Cambridge Assessment International Education

# Cambridge O Level

**TELUGU** **3214/02**

Paper 2 Translation and Reading Comprehension **October/November 2025**

**1 hour 30 minutes**

*7856073649*

You must answer on the answer booklet/paper.

You will need: Answer booklet/paper

**INSTRUCTIONS**

- Answer **all** questions.
- If you have been given an answer booklet, follow the instructions on the front cover of the answer booklet.
- Use a black or dark blue pen.
- Write your name, centre number and candidate number on all the work you hand in.
- Do **not** use an erasable pen or correction fluid.
- At the end of the examination, fasten all your work together. Do **not** use staples, paper clips or glue.

**INFORMATION**

- The total mark for this paper is 55.
- The number of marks for each question or part question is shown in brackets [ ].

This document has **4** pages.


© UCLES 2025

## Section A – Translation

**1** Translate into **English**.

ఒక రాత్రి కలలో శ్రీకృష్ణదేవరాయలకి గాలిలో తేలే భవనం ఒకటి కనిపించింది. మర్నాడు సభలో ఆయన అలాంటి భవనాన్ని కట్టాలని ఆదేశించారు. అది సాధ్యం కాదని ఎందరు చెప్పినా రాజుగారు వినలేదు. ఒక రోజు సభకొక వృద్ధుడు వచ్చి, తనవి నూరు బంగారునాణాలు దొంగిలించబడ్డాయనీ, దొంగ ఎవరో తనకి తెలుసనీ చెప్పి వాటిని తిరిగి ఇప్పించమని కోరాడు. దొంగ ఎవరు అని రాజుగారు అడిగితే, నిన్న రాత్రి నా కలలోకి వచ్చి మీరే నాణాలు దోచారు అని అన్నాడు వృద్ధుడు. రాజుగారు చాలా కోపంగా "ఏమిటీ వెటకారం! కలలో జరిగినది నిజమనుకుంటే ఎలా?" అన్నారు. ఆ మాటలు వినగానే వృద్ధుడి వేషంలో ఉన్న తెనాలి రామకృష్ణ ఆ వేషం తీసేసి, "క్షమించండి మహారాజా, మీ కలను నిజం చేయడం కుదరదు అని నిరూపించడానికే ఇలా చేశాను" అన్నాడు.

[10]

**2** Translate into **Telugu**.

Regular physical activity is one of the most important things you can do for your health and happiness. Being physically active can improve your brain health, help manage weight, reduce the risk of disease, strengthen bones and muscles, and increase your ability to do everyday activities. Keeping fit can help improve your thinking, ability to learn and judgement skills as you age. Adults who sit less and do any amount of physical activity gain some health benefits. Only a few lifestyle choices have as large an impact on your health as physical activity. Everyone can experience the health benefits of exercise – age, abilities, shape or size do not matter.

[20]

© UCLES 2025

## Section B – Comprehension

Do **not** translate the passage below. First read it carefully and then answer, briefly and in **Telugu**, the questions that follow.

ఉదయపురిని పరిపాలించే విక్రమసేనుడిని గొప్ప పాలకుడు అనీ, ప్రజలని కన్నబిడ్డలలా చూసుకుంటాడనీ ఆయన రాజ్యంలో ప్రజలందరూ అనేవారు. ఆయన కళల పట్ల ఎంతో ఇష్టం ఉన్నవాడు కూడా. ఎంతోమంది కళాకారులను ప్రోత్సహించి, వారి ప్రతిభకి తగ్గట్టు సత్కరించేవారు. ఆయన దేశవిదేశాల నుంచి ఎన్నో మంచి చిత్రాలను, శిల్పాలను సేకరించేవారు. వాటిని ఉంచడానికి ఒక ప్రత్యేక భవనం నిర్మించి, దానికి 'కళానికేతనం' అని పేరు పెట్టి, కళాఖండాలన్నీ అక్కడ భద్రపరిచారు. వాటిని వేలకొద్దీ ప్రజలు ఎక్కడెక్కడినుంచో వచ్చి చూసి, మహారాజుకి కళలంటే ఉన్న అభిరుచిని పొగిడి వెళ్ళేవారు.

విక్రమసేనుడు కళానికేతనానికి సంబంధించిన అన్ని పనులూ చూసుకోవడానికి, ఒక ప్రతిభ గల కళాకారుడిని నియమించాలని అనుకున్నారు. ఈ విషయాన్ని రాజ్యంలోని అన్ని ప్రాంతాలలోనూ చాటింపు వేయించారు.

ఆ చాటింపు విని ఎంతోమంది కళాకారులు ఉత్సుకత చూపించి, ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నారు. వారందరినీ మహారాజు స్వయంగా ప్రశ్నించి, వారి నైపుణ్యం గురించి తెలుసుకోవడానికి రకరకాల పరీక్షలు పెట్టి, గెలిచినవారిలో నలుగురిని ఎంపిక చేశారు. వారి అనుభవం పరీక్షించడానికి, కళానికేతనంలో ఉన్న, చిత్రకారులు గీసిన చిత్రాల మధ్య యంత్రాలు వాడి ముద్రించిన చిత్రపటాలను ఉంచి, అసలైన వాటిని కనిపెట్టమని అడిగారు. నలుగురిలో ఇద్దరైన హరి, కృష్ణ మాత్రమే ఆ పని చేయగలిగారు. చివరి పరీక్షతో ఒకరిని ఎంపిక చేయాలి అనుకున్నారు మహారాజు.

మహారాజు, ఆ ఇద్దరితో తనకి వారు బాగా నచ్చారు అనీ, అందుకే కళానికేతనంలోని అత్యంత అద్భుతమైన ఒక చిత్రాన్ని చూపించి, దానిని ఇద్దాం అనుకుంటున్నాననీ అన్నారు. కాకపోతే ఇద్దరిలో ఎవరు ఎక్కువ పైకం చెల్లిస్తే వారు ఆ చిత్రాన్ని తమ సొంతం చేసుకోవచ్చు అన్నారు. అప్పుడు కృష్ణ, "మహారాజా! ఈ చిత్రం కోసం నా ఆస్తి అంతా ఇచ్చినా తక్కువే అవుతుంది, దానిని ఎలా అయినా నాకు ఇప్పించండి!" అని అడిగాడు ఆతృతగా.

కానీ, హరి మాత్రం, "మహారాజా! కళకు వెల కట్టడం అనేది నాకు నచ్చని పని. ఇంకా, కళాకారులు వారు చేసే పని వల్ల అందరికీ సంతోషం కలగాలి అనుకుంటారు. అది ఒకరి దగ్గర ఉంటే వారు మాత్రమే దానిని చూసి సంతోషించగలరు. అదే ఈ చిత్రం ఇక్కడ కళానికేతనంలోనే ఉంటే, ప్రతిరోజు ఎంతో మందిని అలరిస్తుంది, మంచి అనుభూతిని ఇస్తుంది. దాని వల్ల చిత్రాన్ని గీసిన కళాకారుడికి ఎంతో పేరు కూడా. అందుకే దానిని కొనాలి అని నేను అనుకోవడం లేదు" అన్నాడు.

విక్రమసేనుడు "నువ్వు నిజమైన కళాకారుడివి" అని హరిని మెచ్చుకుని, కళానికేతనం అధికారిగా అతన్నే నియమించారు.

Now answer the following questions briefly, using your own words as far as possible.

3 ఉదయపురికి రాజు ఎవరు? [1]

4 విక్రమసేనుడి పాలన గురించి ప్రజలు ఏమనుకునేవారు? రెండు విషయాలు వ్రాయండి. [2]

5 కళలు అంటే ఇష్టంతో విక్రమసేనుడు చేసిన పనుల గురించి నాలుగు వివరాలు వ్రాయండి. [4]

6 రాజ్యంలో చాటింపు ఎందుకు వేశారు? [1]

7 మహారాజు ముందుగా పెట్టిన పరీక్షలనుంచీ ఎంతమందిని ఎంపిక చేశారు? [1]

8 ఎంపిక చేయబడ్డ వారికి ఏ పరీక్ష పెట్టారు? [2]

9 పోటీలో చివరికి మిగిలిన ఇద్దరు కళాకారులు ఎవరు? [1]

10 విక్రమసేనుడు పెట్టిన ఆఖరి పరీక్ష ఏమిటి? [3]

11 హరి మహారాజుకు ఏమని సమాధానం చెప్పాడు? [4]

12 క్రింది పదాలలో ఏవైనా **మూడింటికి** అర్థాలు వ్రాయండి. [6]

(i) పాలకుడు

(ii) భద్రపరిచారు

(iii) చాటింపు

(iv) చివరి

(v) పైకం

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

To avoid the issue of disclosure of answer-related information to candidates, all copyright acknowledgements are reproduced online in the Cambridge Assessment International Education Copyright Acknowledgements Booklet. This is produced for each series of examinations and is freely available to download at www.cambridgeinternational.org after the live examination series.

Cambridge Assessment International Education is part of Cambridge Assessment. Cambridge Assessment is the brand name of the University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is a department of the University of Cambridge.